అదనంగా ఏడాది.. సమస్యేనా?

డీఈసీఈ చేశాను. ఈ డిప్లొమా తర్వాత డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరి పూర్తిచేశాను. కానీ రెండో సంవత్సరంలో చేరాలని తర్వాత తెలిసింది. ఇదేమైనా సమస్య అవుతుందా?

– ఎస్.చిరంజీవి

■ సాధారణంగా మూడు సంవత్సరాల డిప్లొమా చేసినవారు డిగ్రీ రెండో సంవత్సరంలో చేరతారు. మీరు డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరడం వల్ల ఇప్పుడు కానీ, భవిష్యత్తులో కానీ ఎలాంటి ఇబ్బందీ ఉండదు. కాకపోతే డిగ్రీ రెండో సంవత్సరంలో చేరిన మీ సహాధ్యాయుల కంటే ఏడాది ఆలస్యంగా మీరు డిగ్రీని పొందుతారు. దీనివల్ల ఉపయోగం ఏంటంటే- రెండు సంవత్సరాల డిగ్రీ చేసిన వారికంటే మీకు డిగ్రీ సబ్జెక్టుల్లో ప్రాథమిక అంశాలపై గట్టి పట్టు ఉంటుంది. సరైన అవగాహన లేక సంవత్సరం ఆలస్యంగా డిగ్రీని పొందుతున్నారు కాబట్టి, డిగ్రీ తరువాత సమయం వృథా అవ్వకుండా, తర్వాత ఏం చేయాలనుకుంటున్నారో ముందే నిర్ణయించుకోండి. ఇప్పటినుంచే ప్రణాళికాబద్ధంగా సిద్ధంకండి!

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

ప్రయోగం చేద్దాం... వర్చువల్ ల్యాబ్‌లో!

ఒక్కసారి ఊహించుకోండి... ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన విద్యాసంస్థల్లో ఉండే ప్రయోగశాలలు, సౌకర్యాలు మొత్తం విద్యార్థులందరికీ అందుబాటులోకి వస్తే?... అందరూ ఐఐటీ స్థాయి ప్రమాణాలతో ల్యాబ్ ఎక్స్‌పెరిమెంట్స్ చేయగలిగితే?.. విద్యార్థులు నేర్చుకునే తీరు ఎంతో మెరుగవుతుంది, మరింత ఆసక్తిగా ప్రయోగాల్లో మమేకం కాగలరు కదా! అందుకే వర్చువల్ ల్యాబ్స్ దీన్ని సాధ్యం చేయడానికి పూనుకున్నాయి.

« తరగతి గదిలో థియరీగా నేర్చుకున్న పాఠాలను విద్యార్థులు ల్యాబ్‌లో ప్రయోగాలుగా చేస్తారు. అయితే ఈ ప్రయోగశాలలకు సంబంధించి ప్రభుత్వ, ప్రైవేటు అనే తేడా లేకుండా కొన్ని ఇబ్బందులున్నాయి. విద్యార్థులు అనుభవపూర్వక విజ్ఞానం (ప్రాక్టికల్ నాలెడ్జ్) పొందేలా ఈ ప్రయోగశాలలకు సరైన పరికరాలు, సౌకర్యాలు, మెటీరియల్ ఉండటం తక్కువ. ఇంకా వివిధ కారణాలతో కొన్నిచోట్ల ల్యాబ్స్ అంటేనే తేలిక వ్యవహారంలా మారిపోయింది. కానీ ఇది విద్యార్థుల అభ్యాసాన్ని దెబ్బతీస్తుంది.

« ఇలాంటి కారణాలతో విద్యార్థులు నష్టపోకుండా వారికి ప్రయోగ అనుభవం ఉండాలనే సంకల్పంతో కేంద్రప్రభుత్వం రెండేళ్ల క్రితం ఓ కార్యక్రమాన్ని ప్రారంభించింది. స్టూడెంట్స్ తమ ఇళ్లలోనే ఉంటూ ప్రయోగాలు చేసేలా 'వర్చువల్ ల్యాబ్స్'ను మానవ వనరుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించింది. దీనికోసం ఎటువంటి అదనపు శ్రమా అవసరం లేకుండానే పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా ప్రయోగాలు చేసేలా అవకాశం కల్పించింది. ప్రస్తుతం ఇందులో సైన్స్, ఇంజినీరింగ్ సబ్జెక్టులకు సంబంధించి 100కు పైగా ల్యాబ్స్ ఉన్నాయి. వీటిలో 700కు పైగా ప్రయోగాలు చేసే అవకాశం ఉంది. కంప్యూటర్, ల్యాప్‌టాప్, టాబ్లెట్, స్మార్ట్ ఫోన్.. ఇలా దేన్నుంచైనా ఈ ప్రయోగాలు చేయవచ్చు. ప్రయోగానికి ముందూ, తర్వాతా క్విజ్‌లు... విద్యార్థి సొంతంగా తనను తాను అంచనా వేసుకునేలా సెల్ఫ్ ఎవాల్యుయేషన్ ఆప్షన్లు ఉన్నాయి. ఇదంతా పూర్తిగా ఉచితం. ఐఐటీ దిల్లీ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తుండగా... దేశంలోని 12 సుప్రసిద్ధ విద్యాసంస్థలు ఇందులో పాలుపంచుకుంటున్నాయి.

సొంతంగా అంచనా వేసుకునేలా..

« ఈ ల్యాబ్స్‌లో విద్యార్థులకు ఆసక్తి ఉండాలే గానీ ఏ ప్రయోగం ఎన్నిసార్లయినా చేయవచ్చు. తప్పులుంటే సరిచేసుకుంటూ మళ్లీ మళ్లీ ప్రయత్నించవచ్చు. బయట తక్కువగా లభించే పరికరాలు, ప్రమాదకర రసాయనాల వల్ల ఇబ్బంది ఎదురవుతుంది. కానీ వర్చువల్‌గా అలాంటి చింతలేవీ లేకుండా పూర్తిగా సబ్జెక్టు నేర్చుకోవచ్చు. తద్వారా వారి పరిజ్ఞానం, మార్కులు పెరిగేందుకు అవకాశం ఉంటుంది. ముఖ్యంగా చదువులోనూ, సామాజికంగానూ వెనుకబడిన విద్యార్థులకు ఇవి చాలా మేలు చేస్తాయి.

చేయడం ఎలా?

ప్రభుత్వ వర్చువల్ ల్యాబ్‌ను ఉపయోగించడం చాలా తేలిక. నెట్‌లో సెర్చ్ చేస్తే వెబ్‌సైట్ తెరుచుకుంటుంది. హోమ్‌పేజ్‌లోనే వివిధ సబ్జెక్టులు, వాటికి సంబంధించిన ల్యాబ్స్ జాబితా రూపంలో కనిపిస్తాయి. అవసరమైనదాన్ని ఎంచుకుంటే, ప్రయోగం కనిపిస్తుంది. అచ్చం బయట చేసిన ఫార్మాట్‌లోనే మొత్తం ఉంటుంది. థియరీ, ప్రొసీజర్, సిమ్యులేషన్, క్విజ్, అసైన్‌మెంట్... ఇలా వరుసగా ఉంటాయి. ప్రొసీజర్ ఓపెన్ చేస్తే ల్యాబ్ ఇంటర్‌ఫేస్ కనిపిస్తుంది. ప్రక్రియ మొదలుపెట్టేందుకు తెరపైనే కంట్రోల్స్ కనిపిస్తాయి. వాటిని ఆపరేట్ చేయడం ద్వారా ప్రయోగాన్ని మనకు కావాల్సినట్లు చేయవచ్చు. వచ్చిన రీడింగ్స్ రాసుకునేందుకు అక్కడే ఎక్స్‌పెరిమెంటల్ టేబుల్ ఉంటుంది. ఆ రీడింగ్స్‌ను కేవలం ఒక్క క్లిక్‌తో గ్రాఫ్ రూపంలో చూడవచ్చు. సరిగ్గా రాలేదు అనుకుంటే వాల్యూస్ మారుస్తూ మళ్లీ మళ్లీ ప్రయోగం చేయవచ్చు. అంతా పూర్తయ్యాక ఆ ప్రయోగాన్ని ప్రింట్ తీసుకునే సౌలభ్యం కూడా ఉంది.

ప్రైవేటుగానూ...

« సబ్జెక్టుకు సంబంధించిన ఒక ప్రయోగం.. నేర్చుకోవడంలో విద్యార్థిని పూర్తిగా నిమగ్నం చేస్తుంది. తానే సొంతంగా ఒక విషయాన్ని గుర్తించేందుకు ప్రయత్నించడం వల్ల... తరగతి గదిలో విన్న పాఠాలు మరింత బాగా అర్థమవుతాయి.

« ఇటీవల చేసిన పరిశోధనల్లో హైబ్రిడ్ మోడల్‌లో చదువుకుంటున్న విద్యార్థులు అచ్చంగా ఆన్‌లైన్ లేదా అచ్చంగా ఆఫ్‌లైన్‌లో చదివిన వారికంటే మెరుగైన ప్రదర్శన కనబరుస్తున్నట్లు తేలింది.

« ఉన్నత విద్యలో రాబోయే కాలంలో కొత్త టెక్నాలజీలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, పర్సనలైజ్డ్ లెర్నింగ్ మెథడ్స్ మరింత చొచ్చుకుపోతాయని నమ్మకం. దానికి వర్చువల్ ల్యాబ్స్ తొలిమెట్టుగా చెప్పవచ్చు.

« ఇప్పటికే మన దేశంలోని చాలా యూనివర్సిటీలు, కాలేజీలు, ఇతర విద్యాసంస్థలు విద్యార్థులకు మెరుగైన బోధన అందించడంలో వర్చువల్ ల్యాబ్స్ ప్రాముఖ్యాన్ని గుర్తించాయి. కొన్ని సంస్థలు సొంతంగా ఏర్పాటు చేసుకున్నాయి.

ప్రపంచ ఆర్థిక ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) ఇటీవల ఒక సర్వే చేసింది. '2025 పూర్తయ్యేనాటికి ఉన్నత విద్యారంగంలో ఎటువంటి మార్పులు ఉండబోతున్నాయని మీరు భావిస్తున్నారు..?' అని అడిగిన ప్రశ్నకు... దాదాపు 72 శాతానికి పైగా 'హైబ్రిడ్ లెర్నింగ్' బాగా ప్రాచుర్యంలోకి వస్తుందని అనుకుంటున్నట్లు సమాధానమిచ్చారు. అంటే పూర్తిగా ఆన్‌లైన్ కాకుండా, పూర్తిగా ఆఫ్‌లైన్ కాకుండా... సందర్భాన్ని బట్టి రెండు విధానాల్లోనూ చదువుకోవడం. ప్రస్తుతం వర్చువల్ ల్యాబ్స్ చేస్తున్నది అదే!

చదువు

కెరియర్, ఉన్నతవిద్యలకు సంబంధించి మీకు ఏ సందేహాలున్నా వాటిని మాకు పంపండి. నిపుణులు సమాధానాలు ఇస్తారు.

మా చిరునామా:

చదువు, ఈనాడు కార్యాలయం, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రామోజీ ఫిల్మ్‌సిటీ – 501 512 edc@eenadu.in

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

కంటెంట్ డెవలప్‌మెంట్

సంస్థ: సాల్వఫైల్
స్టైపెండ్: నెలకు రూ.3,000-15,000
దరఖాస్తు గడువు: 10.02.2023
అర్హతలు: బయాలజీ, కెమిస్ట్రీ, ఇంగ్లిష్ రాయడం, మేథమెటిక్స్, ఎంఎస్-వర్డ్, ఫిజిక్స్, సబ్జెక్ట్ మేటర్ ఎక్స్‌పర్ట్ నైపుణ్యాలు
internshala.com/i/150b2d

కస్టమర్ రిలేషన్‌షిప్

సంస్థ: నట్‌అండ్‌బోల్ట్ బిజినెస్ సొల్యూషన్ (దిల్ పుడ్స్)
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: 10.02.2023
అర్హతలు: క్లయింట్ రిలేషన్‌షిప్, ఇంగ్లిష్, హిందీ మాట్లాడటంలో నైపుణ్యం
internshala.com/i/3480cc

హైదరాబాద్‌లో

హ్యూమన్ రిసోర్సెస్ (హెచ్‌ఆర్)

సంస్థ: నైల్‌యాత్రి
స్టైపెండ్: నెలకు రూ.10,000-12,000
దరఖాస్తు గడువు: 09.02.2023
అర్హతలు: ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్, రిక్రూట్‌మెంట్ నైపుణ్యాలు
internshala.com/i/97d77d

అడ్మినిస్ట్రేషన్

సంస్థ: హైదరాబాద్ బుక్ ట్రస్ట్
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: 09.02.2023
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-పవర్‌పాయింట్, ఎంఎస్-వర్డ్, తెలుగు మాట్లాడంలో నైపుణ్యం
internshala.com/i/64623d

ఆర్కిటెక్చర్

సంస్థ: ఎండూరి స్పేసెస్ అండ్ స్ట్రక్చర్స్
స్టైపెండ్: నెలకు రూ.6,000
దరఖాస్తు గడువు: 09.02.2023
అర్హతలు: ఆటోక్యాడ్, గూగుల్ స్కెచ్‌అప్ నైపుణ్యాలు
internshala.com/i/0b6181

కంటెంట్ రైటింగ్

సంస్థ: రెబెలియన్ ఈస్పోర్ట్స్
స్టైపెండ్: నెలకు రూ.5,000-12,000
దరఖాస్తు గడువు: 10.02.2023
అర్హతలు: బ్లాగింగ్, క్రియేటివ్ రైటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/9143ef

సోషల్ మీడియా మార్కెటింగ్

సంస్థ: బెన్‌టో ల్యాబ్స్
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: 10.02.2023
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, డిజిటల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ రాయడం, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/1019bb

హ్యూమన్ రిసోర్సెస్

సంస్థ: ఫ్రెయర్ ఎనర్జీ
స్టైపెండ్: నెలకు రూ.12,000
దరఖాస్తు గడువు: 10.02.2023
అర్హతలు: ఎంఎస్ ఆఫీస్ నైపుణ్యం
internshala.com/i/98a4b7

నోటిఫికేషన్స్

ఉద్యోగాలు

సెంట్రల్ బ్యాంకులో 250 పోస్టులు

ముంబయి ప్రధాన కేంద్రంగా పనిచేస్తోన్న సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్.. దేశవ్యాప్తంగా బ్యాంకు శాఖల్లో 250 చీఫ్ మేనేజర్లు, సీనియర్ మేనేజర్ పోస్టుల భర్తీకి అనుభవజ్ఞులైన నిపుణుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.
1. చీఫ్ మేనేజర్ స్కేల్-4 (మెయిన్ స్ట్రీమ్): 50
2. సీనియర్ మేనేజర్ స్కేల్-3 (మెయిన్ స్ట్రీమ్): 200
అర్హత: ఏదైనా డిగ్రీతో పాటు పని అనుభవం.
వయసు: 31.12.2022 నాటికి చీఫ్ మేనేజర్ పోస్టులకు 40 ఏళ్లు, సీనియర్ మేనేజర్ పోస్టులకు 35 ఏళ్లు మించకూడదు.
ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష, వ్యక్తిగత ఇంటర్వ్యూ ఆధారంగా.
దరఖాస్తు రుసుము: రూ.850 + జీఎస్టీ(ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళా అభ్యర్థులకు ఫీజు చెల్లింపు నుంచి మినహాయింపు).
ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ: 11.02.2023.
ఆన్‌లైన్ పరీక్ష: మార్చి 2023 **ఇంటర్వ్యూ:** మార్చి 2023.
వెబ్‌సైట్: https://www.centralbankofindia.co.in/en/recruitments

ఎన్ఎండీసీ లిమిటెడ్‌లో...

హైదరాబాద్‌లోని ఎన్ఎండీసీ లిమిటెడ్.. వివిధ రాష్ట్రాల్లోని ప్రాజెక్టుల్లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఖాళీల భర్తీకి డిపార్ట్‌మెంటల్/ ఎక్స్‌టర్నల్ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.
● అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఫైనాన్స్ అండ్ అకౌంట్స్) ట్రైనీ: 11
● అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (మెటీరియల్స్ అండ్ పర్చేజ్) ట్రైనీ: 16 ● అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేషన్) ట్రైనీ: 15
అర్హత: బ్యాచిలర్ డిగ్రీ, సీఏ (ఇంటర్)/ ఐసీడబ్ల్యూఏ- సీఎంఏ (ఇంటర్), బీఈ, బీటెక్, పీజీ డిప్లొమా.
వయసు: 32 సంవత్సరాలు మించకూడదు.
ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 17.02.2023.
వెబ్‌సైట్: https://www.nmdc.co.in/careers

ఎన్ఐవీఈడీఐ-బెంగళూరులో..

బెంగళూరుకు చెందిన ఐకార్ ఆధ్వర్యంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వెటర్నరీ ఎపిడమాలజీ అండ్ డిసీజ్ ఇన్ఫర్మేషన్ (ఎన్ఐవీఈడీఐ) సీనియర్ రిసెర్చ్ ఫెలో, ప్రాజెక్ట్ అసోసియేట్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితర 12 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
● **అర్హత:** పోస్టును అనుసరించి ఇంటర్మీడియట్/ బ్యాచిలర్స్ డిగ్రీ/ ఇంజినీరింగ్ డిగ్రీ/ పీజీ/ ఎంటెక్/ మాస్టర్స్/ ఎంబీఏ/ ఎంఎస్సీ/ ఎంఏ. **వయసు:** 18-45 ఏళ్లు ఉండాలి.
ఎంపిక: స్క్రీనింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
చిరునామా: ICAR - National Institute of Veterinary Epidemiology and Disease Informatics, Ramagondanahalli, Post Box No: 6450, Yelahanka, Bengaluru - 560064.
దరఖాస్తుకు చివరి తేదీ: 13.02.2023
వెబ్‌సైట్: https://nivedi.res.in/employment.php

జీఆర్ఎస్ఈ-కోల్‌కతాలో...

కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ లిమిటెడ్ (జీఆర్ఎస్ఈ) 12 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: సూపర్‌వైజర్, ఇంజిన్ టెక్నీషియన్, డిజైన్ అసిస్టెంట్లు.
విభాగాలు: అడ్మిన్, హెచ్‌ఆర్, ఎలక్ట్రికల్, మెకానికల్, ఫార్మసీ, ఫైనాన్స్, ఐటీ, మెటీరియల్ మేనేజ్‌మెంట్ తదితరాలు.
అర్హత: పోస్టును అనుసరించి ఇంజినీరింగ్ డిప్లొమా/ ఫార్మసీ డిప్లొమా/ గ్రాడ్యుయేషన్/ పీజీ డిప్లొమా.
వయసు: 28 ఏళ్లు మించకూడదు.
ఎంపిక విధానం: స్క్రీనింగ్, రాతపరీక్ష ఆధారంగా.
దరఖాస్తు ఫీజు: రూ.400
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 06.02.2023
వెబ్‌సైట్: https://grse.in/

అణుశక్తి ప్లాంట్లు, స్పేస్‌స్టేషన్లు, కరెన్సీ నోట్ ప్రెస్‌లు, నౌకాశ్రయాలు, ఎయిర్‌పోర్టులు, స్టీల్ ప్లాంట్లు, హైడ్రాలిక్/థర్మల్ పవర్‌ప్లాంట్లు.. మొదలైన వాటికి దేశ ఆర్థిక వ్యవస్థలో ఎంతో ప్రాధాన్యం ఉంది. వీటి భద్రతను బాధ్యతగా నిర్వర్తిస్తోంది... సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్). హోంశాఖ ఆధ్వర్యంలో పనిచేస్తోన్న ఈ సంస్థ తాజాగా 45। కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. అర్హులైన పురుష అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు!

అవుతారా... సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్?

ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్ (పీఎస్‌టీ)/ ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ (పీఈటీ)/డాక్యుమెంటేషన్/ట్రేడ్ టెస్ట్/ రిటెన్ టెస్ట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. రాత పరీక్షను ఓఎంఆర్/ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) విధానంలో ఇంగ్లిష్, హిందీ భాషల్లో నిర్వహిస్తారు. పీఎస్‌టీ/పీఈటీ, డాక్యుమెంటేషన్ అండ్ ట్రేడ్ టెస్ట్ తర్వాత రాత పరీక్ష ఉంటుంది. అన్ని దశల్లోనూ పాసైనవారికి చివరగా వైద్య పరీక్షను నిర్వహిస్తారు. రాత పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగానే తుది ఎంపిక ఉంటుంది. నియామక ప్రక్రియను దేశవ్యాప్తంగా వివిధ కేంద్రాల్లో నిర్వహిస్తారు.

కానిస్టేబుల్స్/డ్రైవర్, కానిస్టేబుల్స్/డ్రైవర్ కమ్ పంప్ ఆపరేటర్ (డ్రైవర్ ఫర్ ఫైర్ సర్వీసెస్) పోస్టులు రెండింటికీ దరఖాస్తు చేయాలనుకున్నా ఒక్క దరఖాస్తును పంపితే సరిపోతుంది. అయితే మొదటి, రెండు ప్రాధాన్యాలు వేటికో స్పష్టంగా తెలియజేయాలి. దరఖాస్తును సమర్పించిన తర్వాత దీంట్లో మార్పులకు అవకాశం ఉండదు. నియామకాలు తాత్కాలికమే అయినప్పటికీ పర్మనెంట్ చేసే అవకాశాలుండవచ్చు. ఎంపికైన అభ్యర్థులు దేశ, విదేశాల్లో ఎక్కడైనా పనిచేయడానికి సిద్ధంగా ఉండాలి. ఎస్సీ/ ఎస్టీ/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్/ ఈఎస్ఎం కేటగిరీలకు చెందిన అభ్యర్థులకు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రిజర్వేషన్లు వర్తిస్తాయి. ఈ పోస్టులకు దివ్యాంగులు అర్హులు కాదు.

మొత్తం 451 పోస్టుల్లో కానిస్టేబుల్/ డ్రైవర్ ఖాళీలు 183 ఉన్నాయి. వీటిల్లో అన్‌రిజర్వుడ్‌కు 76, ఎస్సీలకు 27, ఎస్టీలకు 13, ఓబీసీలకు 49, ఈడబ్ల్యూఎస్‌లకు 18 కేటాయించారు. కానిస్టేబుల్/ (డ్రైవర్ కమ్ పంప్ ఆపరేటర్) (డ్రైవర్ ఫర్ ఫైర్ సర్వీసెస్) ఖాళీలు 268 ఉన్నాయి. వీటిల్లో అన్‌రిజర్వుడ్‌కు 111, ఎస్సీలకు 40, ఎస్టీలకు 19, ఓబీసీలకు 72, ఈడబ్ల్యూఎస్‌లకు 26 కేటాయించారు.

అర్హత: మెట్రిక్యులేషన్/తత్సమాన పరీక్షను పాస్ అవ్వాలి. హెవీమోటర్ వెహికల్ లేదా ట్రాన్స్‌పోర్ట్ వెహికల్ (హెచ్ఎంవీ/టీవీ); లైట్ మోటర్ వెహికల్; మోటర్‌సైకిల్ విత్ గేర్ లైసెన్స్ ఉండాలి. హెవీ మోటర్ వెహికల్ లేదా ట్రాన్స్‌పోర్ట్ వెహికల్ లేదా లైట్ మోటర్ వెహికల్స్ అండ్ మోటర్ సైకిల్ డ్రైవింగ్‌లో మూడేళ్ల అనుభవం ఉండాలి.

వయసు: 21 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి. ప్రభుత్వ/సీఐఎస్ఎఫ్ ఉద్యోగులకు గరిష్ఠ వయసులో మినహాయింపు ఉంటుంది. సీఐఎస్ఎఫ్‌లో కానిస్టేబుల్ (జీడీ), కానిస్టేబుల్ (ఫైర్), కానిస్టేబుల్ (ట్రేడ్స్‌మెన్)గా పనిచేసిన జనరల్, ఓబీసీ అభ్యర్థులకు 40 ఏళ్ల వరకూ సడలింపు ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 45 ఏళ్ల వరకూ మినహాయింపు ఉంటుంది. వీరంతా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మూడేళ్ల సర్వీసును విజయవంతంగా పూర్తిచేయాలి. ప్రతి విభాగంలోనూ 10 శాతం ఖాళీలను ఎక్స్-సర్వీస్‌మెన్‌కు రిజర్వు చేస్తారు.

శారీరక ప్రమాణాలు: 167 సెం.మీ. ఎత్తు, ఛాతీ కొలత 80-85 సెం.మీ. ఉండాలి. ఎస్టీ అభ్యర్థుల ఎత్తు 160 సెం.మీ., ఛాతీ 76-81 సెం.మీ. ఉండాలి. ఎత్తు, వయసుకు తగ్గ బరువు ఉండాలి. హైట్‌బార్ టెస్ట్‌లో గెలుపొందిన అభ్యర్థులకు మాత్రమే ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్ (పీఎస్‌టీ) నిర్వహిస్తారు.

ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్: ఈ టెస్ట్‌ను హైట్‌బార్ టెస్ట్, పీఎస్‌టీల్లో గెలుపొందినవాళ్లకు నిర్వహిస్తారు. ఈ పరీక్షలో భాగంగా.. 900 మీటర్ల పరుగును 3 నిమిషాల, 15 సెకన్లలో పూర్తిచేయాలి. 11 అడుగుల లాంగ్‌జంప్‌ను మూడు ప్రయత్నాల్లో చేయగలగాలి. 3 అడుగుల, 6 అంగుళాల హైజంప్‌ను మూడు ప్రయత్నాల్లో పూర్తిచేయాలి. ఈ మూడింటిలో ఒక్కదాంట్లో అర్హత సాధించలేకపోయినా అభ్యర్థులను తర్వాతి దశకు ఎంపిక చేయరు.

ట్రేడ్ టెస్ట్: ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్, ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్, డాక్యుమెంటేషన్‌లో పాసైన అభ్యర్థులకు ట్రేడ్‌టెస్ట్‌ను నిర్వహిస్తారు. దీంట్లో కనీసార్హత మార్కులను సాధించాలి.

● లైట్ వెహికల్, హెవీ వెహికల్ డ్రైవింగ్ టెస్టుల్లో 50 మార్కులకు 25 మార్కుల చొప్పున సాధించాలి. మోటార్ మెకానిజమ్, ప్రాక్టికల్ నాలెడ్జ్‌కు సంబంధించిన పరీక్షలో 30 మార్కులకు 15 సాధించాలి. వాహనాలకు మైనర్ రిపేర్లు చేయగలిగే సామర్థ్యం ఉండాలి. తుది ఎంపికలో ఈ మార్కులను పరిగణనలోకి తీసుకోరు. అయినప్పటికీ దీంట్లో కనీసార్హత మార్కులు సాధించినవారే తర్వాత దశకు ఎంపికవుతారు.

దరఖాస్తు ఫీజు: రూ.100 ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ, ఈఎస్ఎం అభ్యర్థులు ఫీజు చెల్లించనవసరం లేదు.
దరఖాస్తుకు చివరి తేదీ: 22.02.2023
వెబ్‌సైట్: http://www.cisfrectt.in/

రాత పరీక్ష ఎలా?

పీఎస్‌టీ/పీఈటీ/డాక్యుమెంటేషన్, ట్రేడ్‌టెస్ట్‌లో అర్హత సాధించినవారికి రాత పరీక్షను నిర్వహిస్తారు. ఇది ఓఎంఆర్/కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో ఉంటుంది. జనరల్ అవేర్‌నెస్/ జనరల్ నాలెడ్జ్, ఎలిమెంటరీ మేథమెటిక్స్, ఎనలిటికల్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్/హిందీ ప్రాథమిక పరిజ్ఞానాన్ని పరీక్షించే విధంగా ప్రశ్నపత్రం ఉంటుంది. ఈ పరీక్ష పదో తరగతి స్థాయిలో ఉంటుంది. 100 ప్రశ్నలకు 100 మార్కులు. ప్రశ్నలు ఆబ్జెక్టివ్ విధానంలో మల్టిపుల్ ఛాయిస్‌లో ఉంటాయి.

నెగెటివ్ మార్కింగ్ ఉండదు. రాత పరీక్షలో అన్‌రిజర్వుడ్/ఈడబ్ల్యూఎస్/ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులు 35 శాతం, ఎస్సీ/ఎస్టీ/ఓబీసీ అభ్యర్థులు 33 శాతం మార్కులు సాధించాలి. పరీక్ష తేదీని సీఐఎస్ఎఫ్ వెబ్‌సైట్ ద్వారా వెల్లడిస్తారు.

జనరల్ నాలెడ్జ్/జనరల్ అవేర్‌నెస్: ఈ విభాగంలో తన చుట్టూ ఉండే పరిసరాలపై అభ్యర్థికి ఉండే అవగాహనను పరీక్షించే విధంగా ప్రశ్నలను రూపొందిస్తారు. అలాగే వర్తమానాంశాలపై అభ్యర్థికి ఉన్న పట్టు, రోజువారీ వ్యవహారాల పరిశీలనను తెలుసుకునే విధంగా ప్రశ్నలుంటాయి. మన దేశానికి ఇతర దేశాలతో ఉండే సంబంధాలు, క్రీడలు, చరిత్ర, సంస్కృతి, జాగ్రఫీ, ఆర్థిక పరిస్థితులు, ఇండియన్ పాలిటీ, భారత రాజ్యాంగం, సైంటిఫిక్ పరిశోధనలు.. మొదలైన అంశాల్లో అవగాహన పెంచుకోవాలి. ఇందుకోసం రోజూ వార్తాపత్రికలు చదవడం అలవాటు చేసుకుంటే ఫలితం ఉంటుంది.

ఎలిమెంటరీ మేథమెటిక్స్: ఈ పేపర్‌లో నంబర్ సిస్టమ్స్, డెసిమల్స్ అండ్ ఫ్రాక్షన్స్, రిలేషన్‌షిప్ బిట్వీన్ నంబర్స్, ఫండమెంటల్ అరిథ్‌మెటికల్ ఆపరేషన్స్, పర్సంటేజెస్, రేషియో అండ్ ప్రపోర్షన్, యావరేజెస్, ఇంటరెస్ట్, ప్రాఫిట్ అండ్ లాస్, డిస్కౌంట్, మెన్సురేషన్, టైమ్ అండ్ డిస్టెన్స్, రేషియో అండ్ టైమ్, టైమ్ అండ్ వర్క్ మొదలైనవి ఉంటాయి.

ఎనలిటిక్ ఆప్టిట్యూడ్ (ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్): నాన్ వెర్బల్ విధానంలో ఉంటాయి. సిమిలారిటీస్ అండ్ డిఫరెన్సెస్, స్పేషియల్ విజువలైజేషన్, విజువల్ మెమరీ, డిస్క్రిమినేషన్, అబ్జర్వేషన్, రిలేషన్‌షిప్, అరిథ్‌మెటికల్ రీజనింగ్, అరిథ్‌మెటిక్ నంబర్ సిరీస్, నాన్-వెర్బల్ సిరీస్, కోడింగ్-డీకోడింగ్ మొదలైన అంశాల నుంచి ప్రశ్నలు ఇస్తారు.

ఇంగ్లిష్: స్పాట్ ఎర్రర్, ఫిల్ ఇన్ ది బ్లాంక్స్, సినానిమ్స్/హోమోనిమ్స్, యాంటనిమ్స్, స్పెల్లింగ్స్/డిటెక్టింగ్ మిస్ స్పెల్ వర్డ్స్, ఇడియమ్స్ అండ్ ఫ్రేజస్, వన్ వర్డ్ సబ్‌స్టిట్యూషన్, ఇంప్రూవ్‌మెంట్ ఆఫ్ సెంటెన్సెస్, యాక్టివ్/పాసివ్ వాయిస్, కన్వర్షేషన్ ఇన్ టు డైరెక్ట్ / ఇన్ డైరెక్ట్ నెరేషన్, షఫ్లింగ్ ఆఫ్ సెంటెన్స్ పార్ట్స్, షఫ్లింగ్ ఆఫ్ సెంటెన్సెస్ ఇన్ ఎ పాసేజ్, క్లోజ్ పాసేజ్, కాంప్రహెన్షన్ పాసేజ్ .. మొదలైనవాటిపై ప్రశ్నలు ఉంటాయి.

● రాత పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా జనరల్, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్, ఈఎస్ఎం కేటగిరీ వారీగా అభ్యర్థుల జాబితాను రూపొందిస్తారు. తుది ఫలితాలను సీఐఎస్ఎఫ్ రిక్రూట